కథ

# నీ మీద మనసాయెరా!

– కె. శారదా పటేల్

**ఇం**టర్మీడియెట్ క్లాసది.

ఫిజిక్స్ క్లాసు జరుగుతోంది. లెక్చరర్ కోదండపాణి న్యూటన్‌లాస్ గురించి వివరిస్తున్నాడు.

''చర్య, ప్రతిచర్య ఒకదాని కొకటి సమానంగానూ మరియూ వ్యతిరేకంగానూ ఉంటాయి. ఇదే న్యూటన్ మూడవ గమన సూత్రము'' అని పాఠం చెప్పుకుంటూ పోతున్నాడు.



తన ధోరణిలో తాను లెసన్ చెప్పుకుంటూ పోతున్నాడేగానీ, రెండు అందమైన కళ్ళు అతడ్ని తదేకమైన చూపులతో చుట్టుముట్టేసి ఉక్కిరిబిక్కిరవుతున్న సంగతి కోదండపాణి గమనించలేదు.

కోదండపాణి పాఠం చెప్పడం పూర్తయ్యింది.

ప్రతిరోజూ పాఠం చెప్పడం పూర్తి కాగానే, ఆ పాఠానికి సంబంధించిన ప్రశ్నలని అడగడం ఆయనకు అలవాటు.

అలాగే – ఆ రోజు కూడా ప్రశ్నలడగడం ప్రారంభించాడు, క్లాస్‌లో అక్కడో స్టూడెంట్‌నీ, అక్కడో స్టూడెంట్‌నీ ఆయనే ఎంచుకుని వాళ్ళనే ప్రశ్నలడుగుతున్నాడు.

''న్యూటన్ థర్డ్ లా ఏంటమ్మా!'' సెకండ్ బెంచీలో కూర్చొన్న ప్రణతిని అడిగాడు.

ఆ అమ్మాయి లెక్చరర్ పిలుపును పట్టించుకోలేదు. ఇంకా అదే తన్మయత్వంతో అతనివంకే, గడ్డం కింద చేయి పెట్టుకుని... కళ్ళుప్పగించి చూస్తోంది.

లెక్చరర్ మళ్ళీ అడిగాడు.

చూపులైతే అతని వైపే ఉన్నాయి గానీ... ప్రణతి మనసెక్కడో ఆలోచిస్తోంది.

క్లాస్‌లో అందరూ తలలు తిప్పి ఆ అమ్మాయి వంకే చూశారు.

''నిన్నే! స్టాండప్'' అని కోదండపాణి బిగ్గరగా అరిచే సరికి ప్రణతి ఒక్కసారిగా ఈ లోకంలోకొచ్చింది.

''వాటీజ్ యువర్ నేమ్...'' అడిగాడు కోదండపాణి కోపం నిండిన గొంతుతో.

గాబరాగా చూసి... ''ప్రణతి'' అంది.

''వాటార్‌యూ డూయింగ్'' అడిగాడు మరింత కోపంగా కోదండపాణి.

ప్రణతి మౌనంగా తలొంచుకొని నిలబడింది.

కోపాన్ని అణచుకుంటూ – ''పాఠం వినకుండా, ఎక్కడో చూస్తే ఎలాగమ్మా! కూర్చో'' అన్నాడు. ఈ లోగా బెల్ అవడంతో విసవిసా క్లాస్ నుంచి బయట కెళ్ళిపోయాడు కోదండపాణి.

❑ ❑ ❑

కోదండపాణి జూనియర్ కాలేజీలో ఫిజిక్స్ లెక్చరర్. ఆ సంవత్సరమే ట్రాన్స్‌ఫర్‌పై ఆ కాలేజీకి వచ్చాడు. వయస్సు నలభై ఏళ్ళున్నా, చూడ్డానికి ఇంకా కుర్రాడు లానే ఉంటాడు. మంచి హైటు, హైటుకు తగ్గ వెయిట్‌తో చాలా నీట్‌గా, ఆకర్షణీయంగా ఉంటాడు. ఎప్పుడూ పెదాల మీద చెరగని చిరునవ్వుతో నారీజన మానస చోరుడుగా చూపరుల గుండెల్లో గుబులు పుట్టించే విగ్రహం ఆయనది. అందుకే ప్రణతిని అంత ఇదిగా ఎట్రాక్ట్ చేయగలిగాడు. కానీ, ఎవరి చూపుల్నీ పట్టించుకోకుండా తన పనేదో తాను చూసుకుపోయే వ్యక్తి – కోదండపాణి.

ప్రణతి జూనియర్ కాలేజీలో ఇంటర్ బైపిసి స్టూడెంట్. బ్రహ్మదేవుడు పనిగట్టుకొని నిలువెత్తు పాలకోవాని అమ్మాయిగా మలిచినట్టుంటుంది ఆమె రూపం. వెన్నెల సోనలో బంగారాన్ని రంగరించి ఆపాదమస్తకం వెల్లవేసినట్టుంటుంది ఆమె ఛాయ. పెద్ద కళ్ళు, చక్కటి ముక్కు, గులాబీ రేకుల్లాంటి పల్చటి పెదాలతోపాటు పర్వతాలు, లోయలు, మైదానాలు ఎక్కడెక్కడ ఎంత ప్రమాణంలో ఉండాలో... అంతే ప్రమాణంలో ఉండి, ఆమెను చూసిన మగాళ్ళ గుండెల్లో సెగల్ని రాజేస్తుంటుంది.

కోదండపాణి కాలేజీలో జాయినైన దగ్గర్నుంచీ ప్రణతి మనసు, మనసులో లేదు. క్లాస్‌లో మొదటిసారిగా ఆయన్ని ఏ రోజైతే చూసిందో – ఇక్కడి లగాయతు అతడి పట్ల ప్రత్యేకమైన అభిమానాన్ని తనకి తెలియకుండానే పెంచుకొంది. ఆ అభిమానం అనురాగంగా రూపాంతరం చెందింది.

కెమిస్ట్రీ లాబ్‌లో ప్రాక్టికల్స్ చేస్తోన్న ప్రణతికి, క్లాస్ నుంచి బయటకొస్తూ కోదండపాణి పర్స్ పోగొట్టుకోవడం కనిపించింది. వెంటనే ఒక్క ఉదుటున పరుగులాంటి నడకతో, ప్రణతి ఆ పర్సు తీసుకొని ''సార్ మీ పర్సు పడిపోయింది'' అని కోదండపాణి చేతికి తన చేతిని తగిలిస్తూ పర్సు ఇచ్చింది.

ఆయనిదేదీ పట్టించుకోకుండా ప్రణతి మొహంలోకి ఓసారి చూసి 'థాంక్స్' అని జేబులో పెట్టుకొని వెళ్ళిపోయాడు.

❑ ❑ ❑

ఫిజిక్స్ క్లాస్‌లో కోదండపాణి నోట్స్ డిక్టేట్ చేస్తున్నాడు. స్టూడెంట్సందరూ రాసుకుంటున్నారు. తన దగ్గర పెన్నున్నా ప్రణతి కావాలని నోట్స్ రాసుకోవడం మానేసింది.

అది గమనించిన లెక్చరర్ మళ్ళీ ఆమెను నిలబెట్టి – ''ఏమ్మా! ఏమిటి కథ. నీకు పాఠం వినడమే ఇష్టం లేదనుకున్నాను. నోట్సు రాసుకోవడం కూడా ఇష్టంలేదా! నోట్సు రాసుకోవడం నామోషీగా ఫీలవుతున్నావా!'' అని వ్యంగ్యంగా అడిగాడు.

వెంటనే లేచి నుంచొని– ''అదేం కాదండీ! పెన్‌లో రీఫిల్ అయిపోయింది'' అని గొణిగినట్టు చెప్పింది.

'ఇదిగో నా పెన్‌తోరాసుకో. వెళ్ళేటప్పుడు ఇచ్చేసి వెళ్ళు' అని తన పెన్ని ప్రణతి చేతిలో పెట్టాడు.

పెన్నిచ్చే వంకతో మళ్ళీ మాస్టార్ని కలుసుకొనే భాగ్యం దక్కినందుకు మురిసిపోతూ – ఆ కలాన్ని ముద్దుపెట్టుకొని తన హృదయానికి హత్తుకొంది.

కాలేజీ అయిపోగానే – పెన్నుని కోదండపాణికి తిరిగి ఇవ్వడంకోసం, తన ఫ్రెండ్స్‌ని దారి మళ్ళించి గేటు దగ్గర ఒంటరిగా నిలబడింది ప్రణతి.

కోదండపాణి దూరం నుంచి వస్తూ, గేటు దగ్గర నిలబడి ఉన్న ప్రణతి వైపు చూశాడు. ఎందుకో ఆమె ఫీలింగ్స్, ప్రవర్తన చూస్తే అతడికి విచిత్రంగా తోచాయి. కావాలని తనతో క్లోజ్‌గా మూవ్ కావడానికి ప్రణతి ప్రయత్నిస్తోందని చూచాయగా అతడికి అర్థమైంది. అయినా అదంతా పైకి కనబడకుండా ఎప్పటిలాగా చిన్న చిర్నవ్వుతో.... గంభీరంగా కాలేజ్ క్యాంపస్ దాటి గేటు నుంచి బయటికి వెళ్ళబోయాడు.

'సార్! మీ పెన్' అంటూ వెనక నుంచి ప్రణతి పిలిచింది.

''పెన్నివ్వడం కోసం ఇక్కడ, నా కోసం వెయిట్ చేస్తున్నావా! రేపు క్లాస్‌లో ఇవ్వొచ్చుగా ...'' అన్నాడు కోదండపాణి.

''పెన్నివ్వడం కోసం కాదండీ! మీ కోసం, మిమ్మల్ని చూడ్డంకోసం ఇక్కడ వెయిట్ చేస్తున్నాను...'' అని చెప్పాలనిపించింది ప్రణతికి. ఎందుకో తనని తాను తమాయించుకొని–

''వెళ్ళేటప్పుడు పెన్ను ఇచ్చి వెళ్ళమన్నారు కదా! అందుకనీ ...'' అని అర్థోక్తిగా చెప్పింది.

పెన్నందుకొని కోదండపాణి ముందుకు కదలబోయాడు.

''సార్.. మీరు ఏమీ అనుకోనంటే, మీతో కాసేపు మాట్లాడాలి. అది కూడా మీరు కోప్పడనంటేనే!'' అంది ప్రణతి.

''ఫర్వాలేదు చెప్పు. ఏంటీ! ఇవాల్టి లెసన్ అర్థం కాలేదా! రేపు క్లాస్‌లో అదే లెసన్‌ని డిస్కస్ చేద్దాం లే!'' అని మళ్ళీ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు.

''అదేం కాదండీ! నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. ఐ లైక్ యూ సర్'' తడబడుతూ చెప్పింది ప్రణతి.

నెత్తిన పిడుగు పడ్డట్టుగా, చేష్టలన్నీ ఉడిగినట్టుగా – నిశ్చేష్టుడై చూస్తూ నిలబడ్డాడు. కాసేపటికి తేరుకొని,

''ఏంటీ! నన్ను ప్రేమిస్తున్నావా! నీకు మతేమైనా పోయిందా?'' కాస్త ఆవేశంగా అడిగాడు కోదండపాణి.

''అవును సార్! నా మతిపోయింది. దాన్ని మీరే దొంగిలించారు. మిమ్మల్ని కాలేజీలో చూసిన మొదటి రోజు నుంచీ – నా మనసు మనసులో లేదు. మీకు పెళ్ళైనా సరే, నేను మీతోనే నా జీవితాన్ని పంచుకొంటాను'' అంది కోదండపాణి కళ్ళలోకి చూస్తూ ప్రణతి.

కోదండపాణికి ఏం మాట్లాడాలో తోచలేదు. అసలు, ఆమెకు తన మీద అలాంటి అభిప్రాయం ఎలా కలిగింది? తను ఆమెకన్నా దాదాపు ఇరవై మూడేళ్ళు పెద్ద. అందులోనూ, ఓ స్టూడెంట్ తనని ప్రేమిస్తోందని నలుగురికీ తెలిస్తే ఎన్ని తలవంపులు... ఎన్నో ఆలోచనలు అతడ్ని చుట్టుముట్టాయి.

''ప్రణతీ! ఏమిటా మాటలు. నీ వయసేంటీ! నా వయసేంటీ! అదేగనక, నాకు పెళ్ళైతే నీ వయసు కూతురు నాకుండేది తెల్సా!'' అన్నాడు పట్టలేని కోపంతో.

''అంటే... అంటే సార్! మీకింకా పెళ్ళికాలేదా!'' ప్రణతి అయోమయంగా అడిగింది.

''కాలేదు. నేను కూడా చదువుకొనే రోజుల్లో ఓ అమ్మాయిని ప్రేమించాను. మా ప్రేమ పెళ్ళిదాకా వచ్చింది. కానీ ఆ అమ్మాయి తరపు వాళ్ళకి మా పెళ్ళి ఇష్టంలేక, బలవంతాన ఆమెకు మరో పెళ్ళి చేశారు. కొన్నాళ్ళకు ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకొంది. ఇక ప్రేమ, పెళ్ళిపై విరక్తి కలిగి జీవితాంతం ఒంటరిగానే మిగిలిపోదల్చుకున్నాను'' తన గత జీవితం గురించి చెప్పాడు కోదండపాణి.

మాష్టారుకు పెళ్ళి కాలేదన్న విషయం తెలుసుకొని, మొదట ఆశ్చర్యపోయి, తర్వాత... ''ఆహా! ఏమి నా భాగ్యము'' అని మనసులో అనుకొని– ''మీరెన్నైనా చెప్పండి. నా నిర్ణయంలో మాత్రం మార్పుండదు'' అని చెప్పి అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

❑ ❑ ❑

కోదండపాణి మనసంతా అల్లకల్లోలంగా తయారైంది. ఆ రాత్రంతా అతనికి నిద్రపట్టలేదు. అనుక్షణం ప్రణతి అన్న మాటలే చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. ప్రణతి రూపమే క్షణక్షణం కనబడుతోంది. ఎంత ప్రయత్నించినా, మనసులోంచి ఆమె తొలగడం లేదు. తన మీద తనకే కోపం వచ్చింది. ఇంత దిగజారిపోయాడేంటి తను? ఏదో సినిమాల ప్రభావంతో ఆ అమ్మాయి అలా మాట్లాడితే మాత్రం మన

## గరం 'ధరమ్'

**హే**మమాలిని, ధర్మేంద్రల ముద్దుల కూతురు ఈషా డియోల్‌పై మళ్లీ దుమారం లేచింది. ఈషా కేమో తల్లి హేమలా డ్రీమ్‌గర్ల టైటిల్ కొట్టేద్దామని మంచి జోరుమీదున్నదిట. సిన్మాల్లో యాక్ట్ చేసేసి ఒక ఊపు ఊపేయాలని తలపోస్తోందట. కానీ ధర్మేంద మాత్రం చాలా గరం గరంగా ఉన్నాడుట. (కరిష్మా విషయంలో కూడా మొదట్లో ఇంట్లో గొడవైంది ఇలాగే. తరువాత చెప్పేదేముంది.) ధర్మేంద్రకి బోల్డు కోపం వచ్చినా, హేమ మాత్రం అదును చూసి హబ్బీ తో మాట్లాడదామనుకుంటే, సందట్లో సడేమియా లాగా 'పిల్ల నచ్చితే' కదలని కమల్ ఈషా సంగతి తెలిసి తన 'హే రామ్'లో బుక్ చేసుకుంటా నన్నా డుట. హేమ వెంటనే సరేనంది. ధర్మేంద రవీమనీ 'రాటో' అన్నాడుట. వీరి గొడవ ఇలా ఉంటే షారూక్ ఖాన్ కూడా ఒక సినిమా కోసం ఈషాని రెడీ చేయమని హేమ చుట్టూ చక్కర్లు కొడుతూ' ఆంటీ, ఆంటీ, ప్లీజ్, ప్లీజ్' అంటున్నాడట.



సిలా గందరగోళమవడమేంటి? తనకుతానే కంట్రోల్ చేసుకోడానికి ఎంతో ప్రయత్నించాడు.

ప్రతి రోజూ కాలేజీలో ప్రణతి తన వాలుచూపులతో, దొంగ చూపులతో కోదండపాణిని కంగారు పెట్టడం, వాటిని తప్పించుకోడానికి కోదండపాణి నానా ఇబ్బంది పడటం నిత్యకృత్యాలయ్యాయి.

ఫైనల్ ఎగ్జామ్స్ దగ్గరపడ్డాయి. ఓ రోజు స్టాఫ్ రూం నుంచి క్లాస్ చెప్పడానికి బయటకొస్తున్న కోదండపాణిని దార్లోనే ప్రణతి అటకాయించింది.

''సార్! ఫిజిక్స్‌లో కొన్ని టాపిక్స్ సరిగ్గా అర్థం కాలేదు. రోజూ సాయంత్రం పూట మీతో వాటిని చెప్పించు కోవాలని అనుకుంటున్నాను. రూంకి రమ్మంటారా'' అడిగింది ప్రణతి.

''తర్వాత చూద్దాంలే!'' అంటూ ప్రణతిని తప్పించుకొని వెళ్ళిపోయాడు కోదండపాణి.

సాయంత్రం ఆరు గంటలకి, ప్రణతి కోదండపాణి రూంకి రానే వచ్చింది. ఆ సమయంలో వాలు కుర్చీలో కూర్చొని కోదండపాణి ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు. ప్రణతి వచ్చింది కూడా గమనించలేదు.

ప్రణతి, తన శరీర ఛాయలో కలిసిపోయే నిమ్మపండు రంగు లంగా, జాకెట్‌పై - ముక్కుపొడుం రంగు ఓణీ వేసుకొంది. జడ లూజ్‌గా వేసుకుని, తల్లో సన్నజాజి మాల తురుముకొంది. రెండు పుస్తకాల్ని, తన ఎత్తైన గుండెలకు అదుముకొని - తలుపు దగ్గర నిల్చొని - ''మే ఐ కమిన్ సర్!'' అని అడిగింది.

ప్రణతి గొంతు వినగానే మాష్టారు ఉలిక్కిపడి లేచాడు. ఒంటిమీద లుంగీతో, అర్థనగ్నంగా నిలుచొన్న మాస్టార్ని చూసే సరికి ప్రణతి సిగ్గుతో తలొంచుకుంది.

''కమిన్... కమిన్'' అంటూ ప్రణతికి కుర్చీ చూపించి, హేంగర్‌కి వేళ్ళాడే చొక్కాని గబుక్కున అందుకొని తొడుక్కొని, తను మంచంపై కూర్చున్నాడు.

ప్రణతి అడిగిన టాపిక్స్ గురించి ఎక్స్‌ప్లైన్ చేసి కోదండపాణి చెబుతున్నాడు. కానీ, ప్రణతి ధ్యాస మాత్రం ఎక్కడెక్కడో విహరిస్తోంది.

ప్రణతి మనసు లాగానే, బయట వాతావరణం పరిస్థితి కూడా అంతకంతకూ మారుతోంది. వర్షం కురవడం లేదుగానీ, ఏ క్షణంలోనైనా దిమ్మరించేట్లుంది. నల్లని మబ్బులు దట్టంగా మూసుకొస్తున్నాయి.

''వర్షం పడేట్టుంది. ఇక నువ్వు వెళ్ళిరా!'' అని కోదండపాణి అనగానే కరెంటు పోయింది. అప్పుడే బయట కూడా జోరుగా, హోరు గాలితో వర్షం మొదలైంది.

కోదండపాణి లేచి, కొవ్వొత్తిని ముట్టించి స్టూలుపై పెట్టాడు. కిటికీ తలుపుల్లోంచి తన్నుకొచ్చిన గాలి కొవ్వొత్తిని ఊది పారేసింది. అదే క్షణంలో పెద్ద ఉరుము వికృతంగా అరిచింది.

అంతే- భయంతో, ఒక్క పెట్టున ప్రణతి కోదండపాణిని కౌగలించుకుంది. ఊహించని పరిణామానికి అతడు నివ్వెరపోయాడు. సూటిగా ఆమె కళ్ళలోకి చూశాడు. కానీ, తమకంతో కళ్ళు మూసుకొని కౌగిలిని మరింత దిగ్బంధనం చేసి లతలాగా అతడిని పూర్తిగా అల్లుకుపోయింది.

తన బలమైన గుండెల మీద ఆమె వక్షస్థలం నలిగిపోతున్న వెచ్చటి స్పర్శ తెలియగానే - అతనిలో నిద్రాణమై ఉన్న కోర్కెలు బుసలుకొట్టాయి. ఏదో తెలియని గమ్మత్తైన మత్తు అతడ్ని ఆవరించింది. నరాల్లో నెత్తురు పరవళ్ళు తొక్కుతోంది. అప్రయత్నంగానే, ఆమెను మరింత బలంగా హృదయానికి హత్తుకోబోయాడు. పట్టుతప్పి, పక్కనే ఉన్న మంచంపై ఇద్దరూ పడిపోయారు. ఆమె పెదాలను అందుకొని తనివి తీరా అధర సుధారస పానాన్ని చేశాడు. ప్రణతి పూర్తిగా అతడికి లొంగిపోయింది.

కరెంటు వచ్చింది. వాన వెలిసింది. ప్రణతి వెళ్ళిపోయింది. వివేకాన్ని మరిచిపోయి ప్రవర్తించినందుకు అప్పటికి తనను తాను లక్షసార్లు తిట్టుకొన్నాడు. ఘోరమైన తప్పు చేశానన్న పశ్చాత్తాపం అతడ్ని నిలువెల్లా దహించి వేస్తోంది.

ఆ తర్వాత చాలా రోజుల వరకూ కోదండపాణి కాలేజీకి రాలేదు. ప్రణతి ఆయనెక్కడికి వెళ్ళాడో కాలేజీలో వాకబు చేస్తే ఎవరికీ తెలియదన్నారు. రూంకి వెళ్ళి చూస్తే ఖాళీ చేసి ఎక్కడికో వెళ్ళిపోయాడని చెప్పారు. ఓ రోజు కాలేజీ అడ్రసుకు, ప్రణతికి ఉత్తరమొచ్చింది. ఆ ఉత్తరం మీద ఉన్న దస్తూరిని ఆమె ఇట్టే గుర్తుపట్టింది. ఆనందంతో కళ్ళు మెరిశాయి. కోదండపాణి రాసిన ఉత్తరమది. కవర్‌ని చింపి, ఉత్తరాన్ని చదవడం మొదలెట్టింది.

ప్రణతీ! బావున్నావా!

నా రాకకోసం నీ కళ్ళు ఇంకా ఎదురు చూస్తుంటాయని నాకు తెలుసు. కానీ, నేనిక ఎన్నటికీ తిరిగి రానన్న విషయం నీకు బాధ కలిగించవచ్చు. గురు శిష్యుల మధ్య సంబంధం ఎంతో పవిత్రమైనది. నువ్వు నన్ను చూసి ప్రేమలో పడ్డావు. కానీ, బాధ్యత గల గురువుగా కొన్ని కట్టుబాట్లు, పరిమితులు ఉంటాయి. ఓ బలహీన క్షణంలో నేనవి కూడా మరిచిపోయి ప్రవర్తించాను. ఇంకా నేను నీ కళ్ళ ముందుంటే, నీ భవిష్యత్తుకు నేను తీరని ద్రోహం చేసిన వాడ్నవుతాను. నువ్వు బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలి. అందుకు, నాపై నీకున్న ప్రేమ అడ్డంకి కాకూడదు. అందుకే, నీకు దూరంగా వెళ్ళిపోతున్నాను. నీకే కాదు. ఈ ప్రపంచంలో ఎవరికీ అందనంత దూరంగా వెళ్ళిపోతున్నాను.

నీ శ్రేయోభిలాషి
కోదండపాణి

ఉత్తరం చదవడం పూర్తవగానే, ప్రణతి కళ్ళు కన్నీటి సుడిగుండాలై ఉప్పొంగాయి. ఆ ఉత్తరాన్ని తడిపి ముద్ద చేశాయి. ఇంతలో ఓ గాలి వచ్చి, ఆ ఉత్తరాన్ని ఎటో తన్నుకుపోయింది.